31వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 20 సెప్టెంబర్ 2025 పేజీలు : 8

# హెూంగార్డ్స్ సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

### జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల సెప్టెంబర్ 19:** హెూం గార్డ్స్ సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లాలో పని చేస్తున్న హెూం గార్డుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డిజిపి కార్యాలయం నుండి వచ్చిన ఉలెన్ జాకెట్స్, రెయిన్ కోట్స్ శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వారికి జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూమ్ గార్డ్స్ పోలీసు శాఖలో అంతర్భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో, చలికాలంలో హెూమ్ గార్డ్స్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా విధులు నిర్వర్తించేందుకు ఉలెన్ జాకెట్స్, రెయిన్ కోట్స్ అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బందితో పాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. హెూమ్ గార్డ్స్ అధికారులు, సిబ్బంది ఎవరికైన సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని, రాష్ట్ర పోలీస్ శాఖ సిబ్బంది కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.



### బతుకమ్మ పండుగ

# తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చురకలు విలేకరి, మల్యాల, సెప్టెంబర్ 19 :** బతుకమ్మ పండుగ తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. శుక్రవారం మల్యాల ఎక్స్ రోడ్లో గల ఆల్ఫోర్స్ పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ వైభవ్ ఉత్సవాలకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిలు హజరయ్యారు. బతుకమ్మ వేడుకల్లో భాగంగా పాఠశాల ప్రాంగణంలో ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద



### ఆహ్లాద వాతావరణానికి

# అత్యధిక ప్రాధాన్యం



### -జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

**చురకలు విలేకరి, రాయికల్, సెప్టెంబర్19:** పని ఒత్తిడితో కూడిన నేటి సమాజం పార్కులు,జిమ్ ల ఏర్పాటుతో ప్రజలకు ఆహ్లాద వాతావరణం అధిక ప్రాధాన్యం సంతరించుకుంటుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని పెద్ద చెరువు వద్ద రూపాయలు కోటి నిధులతో చిల్డ్రన్ పార్క్ ఏర్పాటుకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజా గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యనికి,ఆహ్లాద -2లో



-అది పార్టీ నిర్ణయం కాదు
-మావోయిస్ట్ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్

# సాయుధ పోరాట విరమణ ప్రకటన వ్యక్తిగత అభిప్రాయమే

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 19 :** మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతి నిధి అభయ్ పేరుతో తాత్కాలిక సాయుధ పోరాట విరమణ ప్రకటన సోను వ్యక్తగత అభిప్రాయమే గాని పార్టీ నిర్ణయం కాదని మావొయిస్ట్ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటన లో తెలిపారు.కేంద్రంలోని బిజెపి పార్టీ విప్లవోద్యమ నిర్మూలనకు ఎప్పటినుండో పథకాలు వేసుకొని అమలు జరుపుతూ 2024 జనవరి నుండి కగార్ అనే పేరుతో భారీ స్థాయి యుద్ధ చర్యలతో నాయకత్వాన్ని, క్యాడర్లను, ప్రజలను కూడా నిర్మూలించే కార్యక్రమాన్ని కొనసాగిస్తోందన్నారు. 2025 మార్చిలో కొంత మంది ప్రజాస్వామిక మేధావులు పీస్ డైలాగ్ కమిటీగా ఏర్పడి ప్రభుత్వానికి మావోయిస్టు పార్టీకి మధ్య -2లో





## రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించాలి

### కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్



**చురకలు ప్రతినిధి కోరుట్ల సెప్టెంబర్,19** : అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్థానిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణం నిధులు సమకూర్చాలంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేసిన సూచనకు నేను మనస్ఫూర్తిగా మద్దతు తెలుపుతున్నాను.ప్రజల సమస్యలు పరిష్కరించకుండా మీడియాతో టైమ్‌పాస్ చిట్‌చాట్లు మానేసి, కోరుట్ల నియోజకవర్గంలో కూడా బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించి మధ్యలో ఆగిపోయిన ప్రభుత్వ ఆస్పత్రి పనులు, రోడ్లు, మార్కెట్లు తక్షణమే పూర్తి చేయాలని, అలాగే మున్సిపాలిటీలకు తగిన నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.ఈ మేరకు నేను ఎక్స్ (ట్విట్టర్) వేదికగా నా అభిప్రాయాన్ని వ్యక్తం చేసాను అని తెలిపారు.

## కల్లూరులో స్వచ్ఛత కార్యక్రమం




**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్,19 :** కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో శుక్రవారం స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పురవీధుల గుండా స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, పరిశుభ్రతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు, గ్రామస్తులకు పరిశుభ్రత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది అని మాజీ సర్పంచ్ అంజయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎంపీడీవో రామకృష్ణ, గ్రామ కార్యదర్శి సరిత,గ్రామ ప్రజలు,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో వ్యక్తి అరెస్టు




**చురకలు ప్రతినిధి, జగిత్యాల,సెప్టెంబర్ 19 :** ప్రభుత్వ నిషేధిత గంజాయి సరఫరా కేసులో నిందితునిగా ఉన్న జగిత్యాల పట్టణంలోని మహేబూబుపురకు చెందిన ఇర్ఫాన్ అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల టౌన్ ఇన్స్ పెక్టర్ కరుణాకర్ తెలిపారు. శుక్రవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం గంజాయి సరఫరా కేసులో నిందితునిగా ఉన్న ఇర్ఫాన్ ఏడాది కాలంగా పోలీసుల కళ్లు గప్పి తప్పించుకొని తిరుగుతున్నాడని, శుక్రవారం గొల్లపల్లి రోడ్డులోని మినీ స్టేడియం వద్ద అనుమానస్పదంగా తిరుగుతుండగా పోలీసులు పట్టుకున్నారని తెలిపారు. గతంలో ఇర్ఫాన్పై నమోదైన కేసుల్లో అతన్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు వివరించారు.

## నా మాటలను వక్రీకరించారు

### -మల్కాజిగిరి ఎంపీ ఈటల



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 19 :** తన మాటలను కొందరు వక్రీకరిస్తున్నారని తాను బిజెపిలోనే కొనసాగుతానని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు. శుక్రవారం ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఒక వీడియో విడుదల చేశారు. పార్టీలు మారడం షర్టు మార్చినంత సులభం కాదని తనకు అలాంటి అలవాటు లేదని అన్నారు. తాను 20 ఏళ్లు ఒకే పార్టీలో ఉన్నానని,తనను కావాలని బద్నాం చేసి ఆ పార్టీ నుండి వెళ్లగొట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తనకు ఉన్నది ఉన్నట్టుగా మాట్లాడే అలవాటు ఉందని, దాన్ని కొందరు వక్రీకరిస్తున్నారని ఆయన అన్నారు.తాను ఏది మాట్లాడినా వివాదం చేస్తున్నారని,అలాంటి పద్ధతులకు స్వస్తి పలకాలని ఆయన హితవు పలికారు.

# సాయుధ పోరాట విరమణ ప్రకటన వ్యక్తిగత అభిప్రాయమే

**మొదటి పేజీ తరువాయి...**శాంతి చర్చలు జరగాలనే ప్రతిపాదనను చేసిందని, ఆ ప్రతిపాదనకు జవాబుగా కేంద్ర కమిటీ పరిస్థితిని వివరిస్తూ-కూంబింగులు, హత్యాకాండ ఆపాలని కొత్త క్యాంపుల నిర్మాణాన్ని నిలుపుదల చేసి శాంతియుత వాతావరణంలో చర్చలు జరుపాలనే విషయాన్ని కేంద్ర కమిటీ ప్రకటించిందని జగన్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సడలింపులు లేకుండా యుద్ధ చర్యలను కొనసాగిస్తూ రక్తపు టేరులు పారిస్తూనే ఉందని, కేంద్ర హెూమ్ మంత్రి బాహాటంగానే 2026 మార్చి నాటికి మావోయిస్టు పార్టీని నిర్మూలిస్తానని పదే పదే ప్రకటించాడని, మరొక వైపున తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలలో ప్రజా సంఘాలు, ప్రజలు కగార్ యుద్ధ కాండను నిలుపుదల చేయాలని ఆందోళన చేశారన్నారు. కగారు యద్ధ కాండను ఆపాలని దేశ వ్యాప్తంగా ఎంతో మంది మేధావులు, సంఘాలు, ప్రముఖులు విజ్ఞప్తులు చేశారని, మిగతా రాష్ట్రాల్లో కూడా కొన్ని చోట్ల ఈ విషయం మీద సభలు జరిగాయని, మిగిలిన అన్ని రాజకీయ పార్టీలు కగార్ యుద్ధ కాండను ఆపాలని పెద్దఎత్తున ఆందోళన చేశారని, అయినప్పటికీ ఫాసిస్టు భావజాలంతో రాజ్యాంగ వ్యతిరేకంగా, చట్ట వ్యతిరేకంగా నిర్మూలన కార్యక్రమాన్ని కొనసాగించి తీరుతామని బీజేపీ నాయకత్వం ప్రకటిస్తూ వస్తోందని జగన్ పేర్కొన్నారు.ఈ క్రమంలో దాడులు తీవ్రంగా కొనసాగాయని,మే 21న పార్టీ ప్రధాన కార్యదర్శిగ ఉన్న టీమ్ మీద దాడి జరిగిందని,ప్రధాన కార్యదర్శితో సహా 28 మంది కామ్రేడ్స్ అమరులయ్యారని, జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ లలో ఘటనలలో కేంద్ర కమిటీ సభ్యులు ఉదయ్ అలియాస్ గాజర్ల రవి, మోడెమ్ బాలకృష్ణ, పర్వేశ్ సోరెన్(జార?ండ్), లు అమరులు అయ్యారని,రాష్ట్ర కమిటీ సభ్యులు గౌతం, భాస్కర్, అరుణ, జగన్ అలియాస్ పండన్న, పండు అలియాస్ చంద్రహాస్ మొదలగువారు అమరులయ్యారని, ఇంకా మరికొద్ది మంది జిల్లా కమిటీ, ఏరియా కమిటీ సభ్యులు కూడా అమరులయ్యారని జగన్ పేర్కొన్నారు. ఈ పరిస్థితోల్లో కొంత మంది రాష్ట్ర కమిటీ సభులు, క్రింది స్థాయిల కమిటీ సభ్యులు అనారోగ్య సమస్యల రీత్యా పార్టీ అనుమతితో సరెండర్ అయ్యారని, దేశ వ్యాప్తంగా కగార్ ను నిలుపుదల చేయాలని ఆందోళన చేసినప్పటికీ బీజేపీ ప్రజా వ్యతిరేకంగా హింసా ప్రవృత్తితో ఈ హత్యాకాండను కొనసాగిస్తోందని, పైగా మావోయిస్టులతో చర్చించేది లేదని, ఆయుధాలు విడిచి సరెండర్ కావాలని పదే పదే బీజేపీ నాయకులు ప్రకటిస్తున్నారని,మేము చర్చించేది లేదంటూ, మరొక పక్క హత్యాకాండను కొనసాగిస్తూ ఉండగా మాకు నెల రోజులు సమయం ఇవ్వాలని అడగటం అనాలోచిత చర్యఅని కేంద్ర కమిటీ సభ్యుడైన కామ్రేడ్ సోనూ సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నామని ఎక్కడెక్కడో సుదీర్ఘంగా ఉన్న పార్టీ నాయకులతో, కార్యకర్తలతో అభిప్రాయాలు తెలుసుకోవడానికి నెల రోజుల వ్యవధి కావాలని, పార్టీ కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను తాను ఇచ్చిన ఈమెయిల్ అడ్రెస్ కు పంపాలని కోరుతూ ప్రకటన ఇచ్చాడని, ఈ విధంగా ప్రకటించడం ఏ పద్ధతి అనాలో అర్థం కావటం లేదని, ఉద్యమాన్ని విడిచి ముఖ్యధారలో కలసి లీగల్ గా పనిచేయదలుచుకున్నప్పుడు పార్టీ కమిటీలో చర్చించి అనుమతి పొందవచ్చుని,తన అభిప్రాయాన్ని పార్టీ ఛానల్ లో పంపించి ఉంటే తన ప్రశ్నకు జవాబులు దొరికేవని, అది చేయక పోగా ఈ విధంగా ఇటువంటి కీలక విషయాన్ని బహిరంగంగా ప్రకటించడం ద్వారా పార్టీ శ్రేణుల్లోనూ, విప్లవ శిబిరంలోనూ గందరగోళం తలెత్తుందని, తాను అనుసరించిన పద్ధతి ఉద్యమానికి ఉపయోగ పడకపోగా సష్టం చేస్తుందని, నేడు దేశంలోని ఏ పార్టీ అయినా ఇటువంటి నిర్ణయాలను ఇంటర్నెట్ ద్వారా బహిరంగ చర్చకు పెట్టి పరిష్కరించాలని ఎవరు అలా చేయరని, అటువంటిది రహస్య పార్టీ, కేంద్రికృత ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడిన పార్టీ, తీవ్రమైన దమనకాండ అమలు జరుగుతున్న ఈ పరిస్థితుల్లో సరిగ్గా ఆలోసించే వాళ్లు ఇలా చేయరని, నేడు పార్టీలో పై స్థాయి నుండి క్రింది వరకు నేడు ఎదుర్కొంటున్న సమస్య మీద అందరూ తీవ్రంగానే ఆలోచిస్తున్నారని అనవసరంగా నష్ట పోవాలని ఎవరు అనుకోవటం లేదని, కాబట్టి ఈ సమస్యకు పరిష్కారం ఏ విధంగా బహిరంగా ప్రకటనలతో అయ్యేది కాదని,ఒక భయంకరమైన దమనకాండలో ఇటువంటి నష్టాలు జరుగుతున్నాయని అర్థం చేసుకోవాలని, ఈ సమస్యకు ఇప్పటికీ ఇప్పుడే పరిష్కారం దొరకక పోవచ్చుని,2024లో పాలిట్ బ్యూరో విడుదల చేసిన సర్క్యులర్ను అమలు జరపటమే తక్షణ కర్తవ్య%శీ% అని జగన్ పేర్కొన్నారు.నేడు పాలస్తీనా విషయంలో నేడు మారణకాండ జరుగుతున్నదో ప్రపంచ వ్యాప్తంగా అర్థం అవుతుందని, ప్రపంచ వ్యాప్తంగానే దమనకాండ స్థాయి పెరిగిందని అర్థమవుతుందన్నారు. ఇంటువంటి పద్ధతులు ఉద్యమానికి నష్టం కలిగించేవే కానీ ప్రయోజనం ఏ మాత్రం లేనివని, ఇది పార్టీ అధికారిక ప్రకటన కాదని, విప్లవ శిబిరం, మిగిలిన అన్ని రాజకీయ పార్టీలు దీనిని అధికారిక ప్రకటనగా గుర్తించాల్సిన అవసరం లేదన్నారు. ఈ ప్రకటనతో గందరగోళ పడాల్సిన అవసరం లేదని, ఫాసిస్టు బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు తీవ్రతరం చేయాలని జగన్ పేర్కొన్నారు.

### బతుకమ్మ పండుగ

## తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక

**మొదటి పేజీ తరువాయి...**ప్రత్యేక పూజలు నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని, తెలంగాణ పరిరక్షించిన వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని వారు చెప్పారు. దేశ అభివృద్ధికి సైతం చేయూతనిచ్చిన వారవతాముని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర పండుగగా అభివర్ణించబడిన ఈ బతుకమ్మ పండుగ మహిళలకు చాలా ప్రత్యేకమైనదని, మహిళలు వారి యొక్క సౌభాగ్యాన్ని సంరక్షించుకోవడానికి అనేక పూజలు ఈ బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా నిర్వహించడం మనకు తెలుస్తుందన్నారు. పురాణాలలో ఇతిహాసాలలో బతుకమ్మకు చాలా విశిష్టత ఉన్నదని, ఆ విశిష్టతను పరిరక్షించేటువంటి బాధ్యత ప్రతి ఒక్కరిది అని గుర్తు చేశారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో పండుగలను చాలా వైభవంగా వేడుకగా నిర్వహించడం గొప్ప విషయమని వారి విద్యా విధానం, పండుగల మరియు సంస్కృతి సాంప్రదాయాల పట్ల వారు ప్రదర్శిస్తున్నటువంటి ఆసక్తి చాలా ఆదర్శనీయమని, ముఖ్యంగా విద్యాసంస్థల్లో విద్యార్థులకు క్రమశిక్షణతో పాలు చక్కటి విద్యను అందిస్తూ వారిని ఉన్నత స్థానాలను స్థిరపడేందుకు కృషి చేస్తున్న నరేందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సాంప్రదాయాలను పాటిస్తూ పండుగలను నిర్వహించడం జరుగుతుందని మరియు విద్యార్థుల్లో సాంస్కృతిక అవగాహన పెంపొందించడానికి అటువంటి కార్యక్రమాలను చాలా గొప్పగా వేడుకగా నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేస్తూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో బతుకమ్మ ఉత్సవాలు విద్యార్థులు ఆనందోత్సవాల మధ్య వేడుకగా నిర్వహించడం జరుగుతున్నదని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటు వంటి పలు నృత్యాలు,కార్యక్రమాలు అలరింపచేశాయి. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నాడు.

### ఆహ్లాద వాతావరణానికి

## అత్యధిక ప్రాధాన్యం

వాతావరణానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. రాయికల్ ను మున్సిపల్ గా చేసి,పట్టణ సుందరీకరణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానన్నారు.ఆరోగ్యమే మహా భాగ్యం ఆరోగ్యాన్ని మించిన సంపద లేదని కుటుంబ సమేతంగా పార్కులో సమయం గడపాలని అన్ని సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తానన్నారు. అధికారులు ఒక పద్ధతి ప్రకారం, పార్కు నిర్మాణం చేపట్టాలని ప్రతి ఒక్క రూపాయి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని కాంట్రాక్టర్లను అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ మనోహర్,తాహసిల్దార్ నాగార్జున,ఎంపీడీవో చిరంజీవి,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, మాజీ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు,పడిగెల రవీందర్ రెడ్డి,రవీందర్ రావు,కోల శ్రీనివాస్,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్ కేసులో నిందితుని అరెస్టు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 19:** జగిత్యాల రూరల్ మండలంలోని సంగెంపల్లి గ్రామంలో జరిగిన చైన్స్నాచింగ్ కేసులో నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ తెలిపారు. శుక్రవారం జగిత్యాల రూరల్ సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంగెంపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల లచ్చవ్వ తన ఇంటి ఆవరణలో పడుకొని ఉండగా ఇంట్లో ఎవరు లేని విషయాన్ని గమనించిన జగిత్యాల రూరల్ మండలం హబ్సీపూర్ గ్రామానికి చెందిన మన్నె గంగరాజం ఆమె మెడలో నుంచి తులంన్నర బంగారు కుతికట్టు తెంపుకొని పరారయ్యాడు.

# అవగాహన లేక...దరఖాస్తులు రాక..?

**- అవగాహన కల్పించడంలో లోపం**
**- ఎన్ఎఫ్‌బీఎస్ పై అవగాహన లేమితో అర్జీలకు ముందుకురాని బాధితులు**
**- సెర్ప్ వద్ద మూలుగుతున్న రూ.60 కోట్ల రుపాయలు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (19) :** జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ ఎఫ్ బి యస్) – సంకట్ మోచన్ పథకం 18–59 సంవత్సరాల మధ్య వయస్సు గల వారి ప్రాథమిక కుటుంబ ఆదాయం కలిగిన వ్యక్తి మరణించినప్పుడు, దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్న కుటుంబాలకు ఒకేసారి రూ. 20,000 నగదు సహాయం అందించడానికి జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ యఫ్ బి ఎస్ ) రూపొందించబడింది. దారిద్ర్యరేఖకు దిగువన నివసించే కుటుంబాల సామాజిక భద్రతను నిర్ధారించడం ఈ పథకం లక్ష్యం, ఈ చెల్లింపు కుటుంబంలోని వితంతువు లేదా అవివాహిత కుమార్తెకు చెందుతుంది.ఎన్ యఫ్ బి ఎస్ కి అర్హత పొందాలంటే, కుటుంబాలు ఈ క్రింది ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి: వారు బిపిఎల్ జాబితాలో ఉండాలి, కుటుంబం యొక్క ప్రధాన ఆదాయ సంపాదకుడు సహజ లేదా ప్రమాదవశాత్తు మరణించి ఉండాలి మరియు మరణించే సమయానికి వారి వయస్సు 18 మరియు 60 సంవత్సరాల మధ్య ఉండాలి. అదనంగా, ఈ పథకానికి అర్హత పొందడానికి కుటుంబాలు మరణించిన రెండుసంవత్సరాలలోపు దరఖాస్తును సమర్పించాలి. దరఖాస్తుల సమర్పణ కోసం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా లోని తహసిల్, ఐకెపి, గ్రామ పంచాయతీ కార్యాలయాలలో అవగాహన కల్పించి దరఖాస్తుల స్వీకరణకు కార్యచరణ రుపోందిచారు.

**ప్రయోజనాలు:**

కుటుంబానికి రూ. 20 వేలు

**లబ్ధిదారుడు:**

భారత ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం కుటుంబం బిపిఎల్ జాబితాలో ఉండాలి.

**అర్హత ప్రమాణాలు:**

భారత ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం కుటుంబం బిపిఎల్ జాబితాలో ఉండాలి. అదనంగా, కుటుంబంలో ప్రాథమిక సంపాదనదారుడు, పురుషుడు లేదా స్త్రీ అయినా, మరణించి ఉండాలి, వారి వయస్సు 18 మరియు 60 సంవత్సరాల మధ్య ఉండాలి. చివరగా, మరణం తర్వాత రెండు సంవత్సరాలలోపు సహాయం కోసం దరఖాస్తును సమర్పించాలి.ఈ పథకం మరణించిన వ్యక్తి కుటుంబానికి రూ. 20 వేలచొప్పున ఒకేసారి సహాయం అందిస్తుంది, అది సహజ మరణం అయినా లేదా ప్రమాదవశాత్తు జరిగినా.సహాయం చెల్లింపు లబ్ధిదారుడి పోస్ట్ లేదా బ్యాంక్ ఖాతాకు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డి బి టి) ద్వారా చేయబడుతుంది.ఈ పథకం కింద సహాయాన్ని ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి డివివి అదికారుల కు అధికారం ఉంది.

**దరఖాస్తులు ఇలా...**

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని రైతు కూలీలు, కార్మికులు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారు ఈ పథకం కింద లబ్ధికి అర్హులు.మరణించిన వారి వయసు 18 నుంచి 60 ఏళ్ల లోపు ఉండాలి. కుటుంబ పెద్ద సాధారణ, ప్రమాదవ శాత్తు మృతి చెందితే.. వారి కుటుంబ సభ్యులు రెండేళ్లలోపు దరఖాస్తు చేసుకోవచ్చు.మరణ, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, ఆహార భద్రత కార్డులు, బ్యాంకు ఖాతా, కుటుంబసభ్యుల వివరాలతో తహసీల్దారుకు దరఖాస్తు సమర్పించాలి.దరఖాస్తును ఐకేపీ, రెవెన్యూ సిబ్బంది విచారించిన అనంతరం ఆర్డీవోకు పంపుతారు. ఆర్డీవో ధ్రువీకరించాక నిధులను విడుదల చేయాలని కోరుతూ సెర్ప్ సీఈవోకు పంపుతారు.ఆ సీఈవో అనుమతితో లబ్దిదారుల ఖాతాల్లో నేరుగా రూ. 20 వేలు జమ అవుతాయి.

**అర్హులైన వారు దరకాస్తు చేసుకోవాలి**

**ఇబ్రహింపట్నం డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్**



జగిత్యాల జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలోని తహసిల్ కార్యక్రమంలో ప్రత్యేక డెస్కులను ఏర్పాటు చేసి సంబంధిత పథకం కు దరఖాస్తులు స్వీకరించేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అర్హులను గుర్తించి వారికి ప్రయోజనం అందేలా చూసేందుకు తాహసిల్ కార్యాలయం లో దరఖాస్తులు స్వీకరిస్తున్నాం.

# కస్తూర్భ గాంధీ బాలికల పాఠశాలలో ముందస్తు బతుకమ్మ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 19 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపు కున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి అడ్లూరిసతీమణి కాంతాకుమారి పాల్గొని పాఠశాల విద్యార్థులతో కలిసి బతుకమ్మఆడారు. అనంతరంబతుకమ్మపండుగవిశిష్టతను విద్యార్థులకు వివరించారు. తీరొక్క పూలతో పేర్చిన బతుక మ్మలతో విద్యార్థులు, ఉపాధ్యా యురాళు ,,ఆడిపాడుతూ సంబ రాలు జరుపుకున్నారు. పాఠశా లలోని సమస్యలను మంత్రి అడ్లూరి దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక – జితేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మాజీ ఎంపిటిసి అనుమాల మంజుల, బీసీసెల్అధ్యక్షుడు బందెల ఉదయ్,కోటిలింగాల ఆలయచైర్మన్ రమేష్,ఎంపిడిఓ కృపాకర్, ఎస్సై ఉమాసాగర్, ఆర్.ఐ రాజేశ్వరి, స్కూల్ ఇంచార్జి జ్యోతి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూర్య గ్లోబల్ పాఠశాలలో గో విజ్ఞాన పరీక్షలు



**చురకలు విలేఖరి,జగిత్యాల, సెప్టెంబర్, 19 :** జిల్లా కేంద్రం లోనిసూర్య గ్లోబల్ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు గో విజ్ఞాన పరీక్షలు నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు ముందుగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్ రావుగోవులను పూజించి గోవు యొక్క ప్రాధాన్యత గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.గోవు మనకు ఏ విధంగా ఉపయోగపడుతుందో గో పెడ మరియు మూత్రం ఏ విధంగా ఉపయోగపడుతుందో విద్యార్థులకు తెలియజేశారు.గోవిజ్ఞానం, శాస్త్రీయత, గో ఆధారిత ఉత్పత్తులపై ప్రశ్నలు అడిగి, యువతలో అవగాహన పెంచే ప్రయత్నం జరిగింది. ఈ కార్యక్రమాలు గో పరిరక్షణ, గోపూజ, గో ఉత్పత్తుల వినియోగం వంటి అంశాలపై కొత్త తరం యువతలో చైతన్యం కలిగిస్తాయని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో గో సేవా విభాగం వారు బిరెల్లి సంతోష్, పాఠశాల చైర్మన్ రవీందర్ రావు, ప్రిన్సిపల్ శ్రీధర్ రావు,డైరెక్టర్లు హరిచరణ్ రావు,మౌనిక రావు ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## రెవెన్యూ శాఖ

# గ్రామ పరిపాలన అధికారిగా శ్రీకాంత్

**-పరిపాలన అధికారిని సన్మాణించిన అభివృద్ధి కమిటీ**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (19) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామ రెవెన్యూ శాఖ పరిపాలన అదికారి గా గుండా శ్రీనాథ్ శుక్రవారం భాధ్యతలను గ్రామ పంచాయతీ కార్యలయం లో స్వికరించారు.భుమి సమస్యలు,రెవెన్యూ సంబదిత సమస్యల పరిషారం కోసం సంబదిత అదికారి విధులు నిర్వహించనున్నారు.కాగ అదికారి శ్రీనాథ్ ను గ్రామపంచాయతీ కార్యదర్శి గుడురు శ్రీకాంత్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుమ్మల గంగన్న,అభివృద్ధి కమిటీ ఉపధ్యక్షుడు దుంపెట మహేష్, విడిసి కోశాధికారి పుప్పాల అశోక్,రైతు ఉత్పతుల సంఘ డైరెక్టర్ రాధరపు దేవదాస్,కారోబార్ కుంబల నారయణ,పట్నం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవాస్ యోజన

# సమాచారం త్వరితగతిన పూర్తి చేయాలి

**-ఇబ్రహీంపట్నం ఎంపీడీవో మొహమ్మద్ సలీం**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (19) :** ఆవాస్ యోజన సమాచారం తర్వాతగతిన పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ఎంపిడిఓ మహమ్మద్ సలిం అన్నారు. మండలంలోని వర్షకొండ గ్రామంలో ఆవాస్ యోజన సమాచారాన్ని ఆన్లైన్ నందు నమోదు చేస్తున్న వివరాలను శు క్రవారం ఎంపీడీవో మహ్మద్ సలీం పరిశీలించారు.ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో రెండు రోజులలోగా ఆవాస్ యోజన ఆన్లైన్ నందు సంబంధిత సమాచారాన్ని అప్లోడ్ చేయలని పంచాయతీ కార్యదర్శిలను ఎంపిడిఓ సుచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కుమారుడి జన్మదినం రోజు తండ్రి రక్తదానం

**-మండల పరిషత్ కార్యాలయానికి ప్యూరిఫైడ్ అందజేత**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (19) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రనికి చెందిన పిట్టెల వంశి తన పెద్ధ కుమారుడు పిట్టల అకీరా నందన్ జన్మదినం సందర్భంగా శుక్రవారం తండ్రి పిట్టల వంశీ మెట్‌పల్లిలోని రాధ్య బ్లడ్ బ్యాంక్‌లో రక్త దానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.అనతరం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వాటర్ ప్యూరిఫైడ్‌ను ఎంపీడీవో మహమ్మద్ సలీం కు అందించారు.ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ తమ కుంటుబం పిల్లల సమక్షంలో రక్తదానం,సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తే పిల్లల్లో సైతం సేవ చేయాలనే ఆలోచన వస్తుందని,యువత తమ పెళ్లిరోజు,పుట్టినరోజు సందర్భంగా విలాసాలు చేయకుండా తమకు ఉన్నతలో సహాయం ఇతరులకు చెయ్యాలని సూచించారు. పిట్టల వంశీని పలువురు అభినందించారు.

# తీరొక్క పూల పండగా....తెలంగాణ బతుకమ్మ వేడుక

## -సెప్టెంబర్ 21 మెదలు 10 రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (19) :** ప్రపంచంలో తీరొక్క పూలతో పండుగ జరుపుకొనే సంప్రదాయం తెలంగాణ బతుకమ్మదే. బతుకమ్మ కేవలం పండుగ మాత్రమే కాదు.ప్రకృతి,సంస్కృతి కలయికలో పుట్టిన సజీవకావ్యం.రంగు రంగుల పువ్వులతో అందంగా దొంతరలుగా పేర్చే బతుకమ్మలతో ఆడబిడ్డలు సంబురపడే ఈ పండుగ తెలంగాణ సంస్కృతికి అద్దం పడుతుంది.బతుకమ్మ అనగానే.తెలంగాణ ప్రజలకు ఓ ప్రత్యేక మైన పండగ. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా పూలను పూజించే పండగ ఒక్క తెలంగాణలో మాత్రమే కనిపి స్తోంది.తొమ్మిదిరోజులపాటు ఈ పండగను చేసుకుంటారు.దేశంలో ఎన్నో పండుగలు ఉన్నాయి.ఇందులో సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట వేసే వాటికి మనదేశంలో విశిష్ట స్థానం ఉంది. ఇక మన తెలంగాణ రాష్ట్రంలో కూడా వివిధ రకాల పండుగలు జరుపుకుంటాం. అందులో బతుకమ్మ పండుగకు విశిష్ట స్థానం ఉంటుంది. తెలంగాణ అంటేనే బతుకమ్మ బతుకమ్మ అంటేనే తెలంగాణ అనే రీతిలో రాష్ట్ర ప్రభుత్వం పండుగలు నిర్వహిస్తోంది.ప్రకృతిలో సూర్యచంద్రుల ను కొలిచిన విధంగానే వివిధ రకాల పూలను కొలిచే పండుగ మన రాష్ట్రంలో కొనసాగుతోంది. తిరొక్క రంగుల పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను పెట్టి భక్తిశ్రద్ధలతో బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ప్రజల కష్టసుఖాలను పాట రూపంలో పాడుతూ బతుకమ్మను కొని ఆడతారు.ఆడబిడ్డలను ఇంటికి పిలుచు కొని కుటుంబమంతా సంబరాలు చేసు కుంటారు, బతుకమ్మ ఒక సామాజిక ఉత్సవం. మత, వర్గ, కుల, వృత్తి, ప్రాంత సంప్రదాయాలకు అతీతంగా జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ వారసత్వాన్ని ప్రపంచానికి చాటింది. అశ్వయుజ అమావాస్యనాడు ఎంగిలి పూల పేరుతొ ఎంగిలికాని పూలతొ పేర్చిన బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజులు కొనసాగి దుర్గాష్టమి నాడు సద్దుల బతుకమ్మతో పూర్తవుతుంది. ప్రకృతిలో లభించే అన్ని రకాల పూలతో బతుకమ్మను పేర్చి ఆడ మగ వయో భేదం లేకుండా ఈ పండుగలో పాలు పంచుకుంటారు.తెలంగాణలో బతుకమ్మ పండగకు ఉన్నంత ప్రాముఖ్యత మరే పండగకు ఉండదు.భాద్రపద అమవాస్య నుంచి దుర్గాష్టమి వరకు అంటే తొమ్మిది రోజులపాటు వేడుకలు నిర్వహిస్తారు. ఒక్కోరోజుకు ఒక్కో ప్రత్యేకత ఉంటుంది.ఒక్కోరోజు ఒక్కో బతుకమ్మ ను పేరర్చుకొని ఊరూవాడా ఏకమై పండగ చేసుకుంటారు.

**మొదటీ రోజు ఏం చేస్తారు...**

ఈ పూల పండగ భాద్రపద అమావాస్యతో మ్నెదలు పెడతారు. గునుగు, తంగేడు, పట్టుకుచ్చు, బంతి పూలు, చామంతి.. ఇలా రకరకాల పూలతో బతుకమ్మను పేరుస్తారు. మ్నెదటి రోజు బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మ అని పిలుస్తారు.మ్నెదటి రోజున..అమ్మకు తులసి ఆకులు, వక్కలు నైవేద్యంగా సమర్పిస్తారు.

**రెండో రోజున...**

ఇక రెండో రోజు బతుకమ్మను అటుకుల బతుకమ్మ అని పిలుస్తారు. ఇది అశ్వయుజ మాసం మ్నెదటి రోజైన పౌద్యయమి రోజున నిర్వహిస్తారు. చప్పిడిపప్పు, బెల్లం, అటుకులు నైవేద్యంగా సమర్పిస్తారు.

**మూడో రోజున ...**

మూడో రోజు బతుకమ్మను ముద్ద పప్పు బతుకమ్మ అంటారు.ఈరోజున ముద్దపప్పు,బెల్లం,పాలు,పాల పదార్థాల తో అమ్మకు నైవేద్యం సమర్పిస్తారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తారు.

**నాలుగో రోజున...**

బతుకమ్మ పండుగలో నాలుగో రోజున నానబియ్యం బతుకమ్మను చేస్తారు.అంటే నానబెట్టిన బియ్యం, పాలు,బెల్లం వంటివి అమ్మవారికి సమర్పిస్తారు.

**ఐదో రోజున...**

ఐదోరోజు అట్ల బతుకమ్మ అంటారు.ఈరోజు అట్లు(దోసలు) తయారు చేస్తారు. అమ్మకు నైవేద్యంగా పెడతారు.

**ఆరో రోజున...**

ఈ రోజు బతుకమ్మను అలిగిన బతుకమ్మ అంటారు. ఎలాంటి నైవేద్యం కూడా పెట్టరు.

**ఏడో రోజున ....**

ఏడో రోజును వేపకాయల బతుకమ్మ అని పిలుస్తారు. సకినాల పిండిని వేపకాయల్లా తయారు చేసి.. నూనెలో వేయిస్తారు.అమ్మకు నైవేద్యంగా సమర్పిస్తారు.

**ఎనిమిదో రోజున....**

ఈరోజును వెన్నముద్దల బతుకమ్మ అని పిలుస్తారు. నువ్వులు, వెన్నముద్ద, బెల్లంలాంటి పదార్థాలు అమ్మకు నైవేద్యంగా సమర్పిస్తారు.

**తోమ్మిదవ రోజున...**

తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ. చాలా ముఖ్యమైన రోజు.ఇదే రోజు అశ్వయుజ అష్టమి..దుర్గాష్టమి. సద్దుల బతుకమ్మను పెద్ద బతుకమ్మ అని కూడా పిలుస్తారు.పెరుగన్నం,చింతపండు పులిహోర,లెమన్ రైస్,కొబ్బరి అన్నం, నువ్వులఅన్నంఅమ్మవారికి సమర్పిస్తారు.

**సద్దుల బతుకమ్మ చివరి రోజు..**

బతుకమ్మను పేర్చి ఆడిపాడతారు. అనంతరం బతుకమ్మను తల మీద పెట్టుకుని గ్రామలలో చెరువు,గోదవరి వరకూ ఊరేగింపుగా వెళతారు. పాటలు పాడుతు బతుకమ్మను నీటిలో నిమజ్జనం చేస్తారు. తర్వాత వారి వెంట తెచ్చుకున్న పలు రకాల ప్రసాదలను అందరికీ పంచిపెట్టుకుంటారు.

# 22 నుండి దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు

## -పొలాస ఆలయంలో కరపత్రం ఆవిష్కరించిన నిర్వాహకులు



**చురకలు విలేకరి జగిత్యాల సెప్టెంబర్ (19) :** దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 22 న దుర్గమాతాలను ప్రతిష్టించనుండగా నిర్వాహకులు మండపాలను ముస్తాబు చేస్తున్నారు.శుక్రవారం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లలితామాత ఆలయంలో శ్రీలలితా పరమేశ్వరి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని ఆలయంలో ఆలయ ఫౌండరి ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.జగిత్యాలతో పాటు కోరుట్లలో దుర్గమాత విగ్రహాలను సుందరంగా తీర్చిదిద్దనుండగ జిల్లా వ్యాప్తంగా దేవి విగ్రహాలను అక్కడి నుంచే కొనుగోలు చేస్తూన్నారు.దసరా నవరాత్రి ఉత్సవాల కోసం బుగ్గారం మండలంలోని చందయ్యాపల్లెలో యువకులు మొదటి సారి దుర్గమాతాను నెలకొల్పి ఉత్సవాలను ఘనంగా జరుపుకొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో నవదుర్గ,జయదుర్గ, వనదుర్గ, కనకదుర్గ,విజయదుర్గ తదితర పేర్లతో నిర్వాహకులు దుర్గమాతాను నెలకొల్పి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తూ అమ్మవారిని తొమ్మిది రోజులపాటు కొలిచి దసరా పండుగ నాడు నిమజ్జనం చేస్తారు.అందులో భాగంగా బుగ్గారం, చిన్నాపూర్, ధర్మపురి,కోరుట్ల, మెట్పల్లి, మల్యాల, గొల్లపల్లి,పెగడపల్లి మండలం బతికేపల్లి, జగిత్యాల రూరల్ మండలం పొలాస లోని 108 శ్రీచక్ర సహిత లలితామాత ఆలయంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో దుర్గదేవిని ప్రతిష్టించను న్నారు.ప్రతి ఏటా అమ్మవారి ఉత్సవా లను పొలాస ఆలయంలో ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు.ఈ సందర్భంగా ఆలయ ఫౌండరి చైర్మన్ చెల్లం స్వరూప మాట్లాడుతూ లలితామాత ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడానికి అన్నీ ఏర్పాట్లు చేశామని రోజుకో రూపంలో అమ్మవారిని అలంకరణ చేస్తామన్నారు. 22 న బాల త్రిపుర సుందరిగా, 23 న గాయత్రి దేవిగా, 24న మీనాక్షి దేవిగా, 25 న అన్నపూర్ణ దేవిగా 26 న మహాలక్ష్మి దేవిగా, 27 న లలితా త్రిపుర సుందరిగా, 28 న మహచండి దేవిగా, 29 న సరస్వతీ దేవిగా, 30 న దుర్గదేవిగా, అక్టోబర్ 1 న కాళికాదేవిగా, 2న రాజరాజేశ్వరి దేవిగా అమావారిని అలంకరణ చేయగా భక్తులకు దర్శనమిస్తారని స్వరూప తెలిపారు.ఆలయాకమిటి సభ్యులు, ట్రస్టి సభ్యులు ఉత్సవాల్లో పాలుపంచుంటారన్నారు.లలితసాహస్రణ ామ పారాయణం గావించిన సుహాసినిలు శ్రీచక్రాలకు కుంకుమ పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి,చెల్లం సత్తయ్య, మార రాజేశం,కొయ్యడ రమేష్, మహేందర్, పురెళ్ల రాజన్న,పొంపట్టి సులోచన, ఉటూరి అర్చన, వనజ, ఆనంతుల అంజలి, యాంసాని రాజమణి, పూజారి పాలేపు అజయ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తుల వితరణ



**చురకలు, విలేఖరి,వెల్గటూర్,సెప్టెంబర్ 19 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలం పాతగూ డూర్ ప్రాథమిక పాఠశాలలో 84 మంది విద్యార్థిని,విద్యార్థులకు శుక్రవారం సూరారం కు చెందిన శ్రీమతి మద్దుల లక్ష్మీ,గోపాల్ రెడ్డి క్రీడా దుస్తులు అందజేసి ఉదారత చాటుకున్నారు.ఈ సందర్భంగాపాఠశాల సిబ్బంది వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంగల జగదీ శ్వర్ రెడ్డి,గూడరాంరెడ్డి, లక్ష్మన్,చింతల కిషన్,పాఠశాల ప్రధానో పాధ్యాయులుచింతపండుశేఖర్ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపిడిఓ



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (19) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కోమటి కొండాపూర్ గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఇబ్రహీంపట్నం ఎంపిడిఓ మహమ్మద్ సలిం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆహార నిల్వలను, వంట పాత్రలను , రిజిస్టర్లు తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం వంట చేయుచున్న వంట కార్మికురాలి తో పాత్రలు మరియు పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ,పిల్లలకు వేడివేడి ఆహారాన్ని మాత్రమే అందించాలని సుచన చేశారు.అహారం ఎలాంటి కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు వహిస్తూ పిల్లలకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని ఎంపిడిఓ నిర్వహకులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఒక మొక్క నాటి సంరక్షణ కోసం దత్తత తీసుకోవాలి

### -ఇబ్రహీంపట్నం ఎంపీడీవో మహమ్మద్ సలీం



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (19) :** జన్మనిచ్చిన కన్నతల్లి పేరున ప్రతి ఒక్కరు మొక్కను నాటి అది వృక్షమయ్యే వరకు దత్తత తీసుకోవాలని ఇబ్రహీంపట్నం ఎంపీడీవో మహమ్మద్ సలీం అన్నారు.శుక్రవారం ఇబ్రహీం పట్నం మండలం లోనీ వర్షకోండ,కోమటికోండాపూర్ గ్రామలలో మొక్క నాటే కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో కూడా ఈ కార్యక్రమాన్ని ముందుకు తిసుకురావలని సంబంధిత గ్రామల ప్రజలందరూ వారికి ఉన్న స్దలం లో వారికి జన్మనిచ్చినటువంటి తల్లి పేరున మొక్కలు నాటి సంరక్షించుకోవడం వలన రాబోయే తరానికి మంచి ఆరోగ్యవంతమైనటువంటి వాతావరణాన్ని ఏర్పాటు చేసిన వారవుతారని సుచించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరిత, ప్రవీణ్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ వినోద్ సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని భవిష్యత్ తరాలకు అందించాలి

**-జమాతే ఇస్లామీ ఎక్స్ పో-2025ను ప్రారంభించిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, ఎంఐఎం టౌన్ ప్రెసిడెంట్ గులాం అహ్మద్**



**కరీంనగర్, సెప్టెంబర్ 19 :** మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని భవిష్యత్ తరాలకు వారసత్వంగా భావించి, కుల, మతాలకతీతంగా, గురుతరమైన బాధ్యతతో తెలియపరచాలని,ఈ బృహత్తర కార్యక్రమాన్ని జమాతే ఇస్లామీ హింద్ చేపట్టడం అభినందనీయమని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిలు అన్నారు.శుక్రవారం నగరంలోని సర్కస్ గ్రౌండ్ లో మహ్మద్ ప్రవక్త జన్మదినం మిలాద్ ఉన్ నబీని పురస్కరించుకుని జమాతే ఇస్లామీ హింద్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19 నుండి 21 వరకు మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ఎక్స్ పో 2025ను ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్,సుడా చైర్మన్ కోమటిరెడ్డినరేందర్ రెడ్డిలు కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన స్టాల్స్ లో వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రవక్త యొక్క భోదనలు తెలిపే విధంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనలు, మానవీయ కోణంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల అంశాలు తిలకించడం జరిగింది. అనంతరం గులాం అహ్మద్‌హుస్సేన్ మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త సూక్తులు యావత్తు మానవాళికి అనుసరణీయ మని,ఆయన చెప్పిన మార్గంలో నడిపించే విధంగా ఈ ఎక్స్‌పో ఏర్పాటు చేయడం భవిష్య తరాలకు మహమ్మద్ ప్రవక్త చరిత్రను కుల మతాలకతీతంగా తెలియపరచడం సంతోషదాయకమని, ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన జమాతే ఇస్లామీ హింద్ కరీంనగర్ ప్రతినిధులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు షోహైబ్ అహ్మద్ ఖాన్ ప్రతినిధులు మహమ్మద్ ఖైరుద్దీన్, ఉమేర్ అహ్మద్ ఖాన్, ఇస్ హాఖ్, నయిమ్, తన్వీర్ అహ్మద్ ఖాన్, సయ్యద్ మెయిన్ అహ్మద్, సయ్యద్ జుబేర్ అహ్మద్, లక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ ముస్తాక్ అలీ, నవాబ్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ ఫసి యొద్దీన్ నవాబ్,ఎంఐఎం నాయకుడు అబ్బాస్ సమీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

**-టి యు డబ్ల్యూ జే ఐ జే యు ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా సతీష్**



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 19 :** టి యు డబ్ల్యూ జే ఐ జే యు వీణవంక మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీనీ ఏకగ్రీవంగాశుక్రవారం ఎన్నుకున్నారు.అధ్యక్షులు జగన్నాదుల సతీష్ (ప్రజా పక్షం),ప్రధాన కార్యదర్శిగా పూలాల శంకర్(నమస్తే తెలంగాణ)ఉపాధ్యక్షులు ఎం.ఎ సాజిద్ (జనం సాక్షి),పత్తి కొండల్ రెడ్డి (ఘంటారవం)కార్యదర్శిగా ఉయ్యాల పరశురాములు(దిశా) కోశాధికారిగా కంకల రమేష్(ఆంధ్రప్రభ) ఈ కమిటీకి ప్రత్యేక సలహాదారులుగా గెల్లు శ్రీనివాస్,మిడిదొడ్డి పరుశరాములు, దాసారపు రాధాకృష్ణలను ఎన్నుకున్నారు. వీరిని శాలువాతో సన్మానించారు. కార్యవర్గ సభ్యులుగా యార కుమార్,ముద్దెర శ్రీనివాస్,మండల సంపత్,తాళ్లపల్లి శ్రీధర్,కదబండ ప్రవీణ్ కుమార్, నాగుల కిరణ్, అయిందల అంజి,ఓరెం సాగర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షల తెలియజేశారు.

## దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 19 :** దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఛత్రపతి శివాజీ యూత్ అధ్యక్షుడు జంగేపల్లి సతీష్ కోరారు. శుక్రవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న దుర్గామాత నవరాతరోత్స వాలకు సంబంధించిన కరపత్రాలను శు క్రవారం బీజేపీ జిల్లా కార్యదర్శి మచ్చ గిరి రాము ఆవిష్కరించి తొలి కర పత్రాన్ని కాంగ్రెస్ నాయకుడు పిన్రెడ్డి కిషన్ రెడ్డికి అందజేశారు.తొమ్మిది రోజులపాటు నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని సతీష్ పేర్కొన్నారు. చివరి రోజు పెద్ద ఎత్తున వాయిద్యాలు డోలు మరియు వివిధ కోలాటాలు నృత్యాలు నడుమ దుర్గామాతను నిమజ్జనం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు జంగపెల్లి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ కోలేటి చంద్రశేఖర్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లుతో పాటు ఛత్రపతి శివాజీ యువసేన సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయుల కీలక పాత్ర



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 19 :** నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర వహించాలి అని కమాన్ పూర్ ఎంఈఓ ఇల్లందుల విజయ్ కుమార్ అన్నాడు.శుక్రవారం గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ ప్రాథమిక పాఠశాలలో 2022 జనవరి నుండి 2025ఆగస్టు వరకు ఎస్‌జిటి గా మరియు హెచ్‌ఎంగా విధులు నిర్వహిం చి,ప్రస్తుతం స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ జడ్పిహెచ్‌ఎస్ గర్రెపల్లి పాఠశాలకు ప్రమోషన్ పై వెళ్లిన ఉపాధ్యాయులు మేరుగు రాజమౌళిని పాఠశాలలో ఘనంగా సన్మానించినది.ఈ సందర్భం గా మండల విద్యాధికారి విజయ కుమార్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా తెలంగాణ గురుకుల పాఠశాల ఎంట్రన్స్‌లో 100% ఫలితా లు సాధించడం 2024 బి25 సంవత్స రానికి గాను పెద్దపెల్లి జిల్లా ఎఫ్ ఎల్ ఎన్ చాంపియన్గా పాఠశాల నిలపడం గ్రామంలోనీ విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదివేలా చేయడం పాఠశాల అభివృద్ధిలో అహర్నిశలు కృషి చేసిన రాజమౌళి సేవలను కొనియాడ మైనది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మమత పి ఆర్ టి యు టి ఎస్ కమాన్ పూర్ మరియు ముత్తారం మంథని అధ్యక్షులు గసిగంటి రమేష్ మారెల్లి శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు నాంపల్లి రాజ్ కుమార్, సూదిరెడ్డి శ్రీనివాస్ ,శ్రీధర్ ప్రేమలత , రమణారెడ్డి, సమత సతీష్ ,ప్రభాకర్ గుప్తా ఎమ్మార్సీ సిబ్బంది,ఏ ఏ బి సి చైర్మన్ విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాపాక ఉదయ్ శర్మ విశిష్ట సేవలకు "పురోహిత దిగ్గజ" అవార్డు, సన్మానం



**చురకలు ప్రతినిధి,వరంగల్ సెప్టెంబర్ 19 :** వరంగల్ నగరానికి చెందిన రాపాక ఉదయ్ శర్మ సేవలకు "పురోహిత దిగ్గజ" అవార్డును అందజేశారు. విల్లుపురం (తమిళనాడు) కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ హిందూ టెంపుల్స్ అండ్ స్పిరిట్యుయల్ ఆస్ట్రోలజర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "6వ ఇంటర్నేషనల్ స్పిరిట్యుయల్ ఆస్ట్రోలాజికల్ కాన్ఫరెన్స్, ఐకానిక్ అవార్డ్స్ తెలంగాణ - 2025" శనివారం రోజున వరంగల్ నగరంలోని పుష్పరాజ్ కన్వెన్షన్స్ హాల్ లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వరంగల్‌కు చెందిన ప్రముఖ వాస్తుపురోహితులు, వివర్స్ కాలనీ శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రధాన అర్చకులు రాపాక ఉదయ్ శర్మ కు విశిష్ట సేవలకు గాను "పురోహిత దిగ్గజ" బిరుదుతో సత్కరించారు.సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ జె. విశ్వనాథన్ చేతుల మీదుగా, స్థానికంగా పలువురు ప్రముఖ పండితుల సమక్షంలో శాలువా కప్పి, సన్మానించారు.

## జిల్లా స్థాయి పోటీలకు యూనివర్సల్ స్కూల్ విద్యార్థులు



**చురకలు ప్రతినిధి (పెద్దపల్లి జిల్లా)కమాన్‌పూర్ సెప్టెంబర్ 19 :** పాలకుర్తి మండలం జిడి నగర్ లోని యూనివర్సల్ ఐఐటి పాఠశాల విద్యార్థులు ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ ఎండి ఇస్మాయిల్ తెలిపారు. ఈనెల 20న పెద్దపల్లి జిల్లా సుల్తాన్ బాద్ లో జరిగే ఎస్ జి ఎఫ్ కబడ్డీ వాలీబాల్ ఖో ఖో పోటీలకు యూనివర్సల్ పాఠశాల విద్యార్థులు ఎన్ బాలాజీ బి.సాయి అక్షయ్ అనురాగ్ సుశాంత్ ఎస్ ప్రీతం కే రంజిత్ సాత్విక్ ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కల్వల సంతోష్ పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ ఇస్మాయిల్, ప్రిన్సిపాల్ సయ్యద్ అబ్దుల్ అభినందించారు.

## 22న జాతీయ స్ఫూర్తి పురస్కారాల ప్రధానం




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 19 :** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో వసుంధర విజ్ఞాన వికాస మండలి ఆధ్వర్యంలో ఈనెల 22న జాతీయ స్ఫూర్తి పురస్కారాలను అందజేయడం జరుగుతుందని వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మారెడ్డి, అధ్యక్షుడు చదువు వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కట్కూరి శంకర్, ఉపాధ్యక్షులు కొత్త రాజేష్, ప్రధాన కార్యదర్శి గుడి కందుల భూమయ్య, కన్వీనర్ వైద్యుల సుమలత తెలిపారు. ఈనెల 22న మధ్యాహ్నం ఒంటిగంటకు హైదరాబాద్ లోని రవీంద్ర భారతి సమావేశ మందిరంలో ఈ అవార్డుల ప్రధానోత్సవం జరుగునని తెలిపారు. ఇందులో ముఖ్యఅతిథిగా ఏనుగు నరసింహారెడ్డి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు గౌరవ అతిథిగా రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుగంటి చందర్ హాజరవుతారు. వీరితోపాటు నాలేశ్వరం శంకరం నామోజు బాలా చారి కోట్ల వెంకటేశ్వర రెడ్డి యాకూబ్ గౌరవాధ్యక్షులు పోలాడి రామారావు రైతు ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షులు గూడూరు స్వామి రెడ్డి విపి చందన్ రావు బింగి నరేందర్ తదితరులు హాజరవుతున్నట్లు వారి పేర్కొన్నారు.

# లోపాలు లేకుండా విద్యుత్ బిల్లింగ్ విధానం

**- పెద్దపల్లి జిల్లా ఎన్పీడీసీఎల్ఎస్ఈ**
**- గంగాధర్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 19 :** మరింత పారదర్శకంగా లోపాలు లేని బిల్లింగ్ విధానంతో పాటు కచ్చితమైన బిల్లింగ్‌ను హెచ్ టీ విద్యుత్ వినియోగదారులకు అందించడంలో 'ఆటోమేటిక్' మీటర్ రీడింగ్ వ్యవస్థను రూపొందించామని పెద్దపల్లి సర్కిల్ సూపెరింటెం డింగ్ ఇంజనీర్ గంగాధర్ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యుత్తు వినియోగదారులకు మాన్యువల్ బిల్లింగ్ సమస్యలు లేకుండా ఉండేందుకు ఆటోమేటిక్ మీటర్ రీడింగ్ విధానం ఎంతగానో దోహద పడుతుందని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా సర్కిల్లో అధిక సామర్థ్యం విద్యుత్తు వినియోగించే పరిశ్రమలకు వీటిని ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనివల్ల మీటరు రీడింగ్స్ హైఓల్టేజీ విద్యుత్తు వాడుకునే కేటగిరీలో 55 హెచ్ పీకి మించి సామర్థ్యం ఉంటే ఏడీఈ స్థాయి అధికారి, 55 లోపు హెచ్‌పీ ఉంటే ఏఈ స్థాయి అధికారి సేకరిస్తారని వివరించారు. నాన్ స్లాబ్ రీడింగ్‌ను లైన్ ఇన్స్పెక్టర్లు, స్లాబ్ రీడర్‌ను ప్రైవేట్, జూనియర్ లైన్ మెన్లు సేకరిస్తారని, ఆటోమేటిక్' మీటర్ రీడింగ్ విధానం వలన తప్పులు జరిగే ప్రసక్తి ఉండదని, విద్యుత్తు సరఫరాలో వచ్చే హెచ్చు తగ్గులు త్వరిత గతిన గుర్తించవచ్చని అన్నారు. దీని వల్ల సిబ్బంది సమయం వృధా కాదని తెలిపారు. స్మార్ట్ మీటర్ సిస్టం ద్వారా విద్యుత్తు వినియోగాన్ని కొలిచి, మీటరులో 4జీ కమ్యూనికేషన్ సిమ్ పెడతారని, దీంతో నమోదైన డేటా ఎలాంటి మానవ ప్రమే యం లేకుండా హన్మ కొండలోని సెంట్రల్ సర్వర్‌కు చేరు తుందన్నారు. సిబ్బంది ఖర్చు లేకుండా 30 రోజుల్లో కచ్చిత మైన బిల్లింగ్ పూర్తవుతుందని తెలిపారు.

# మహిళల రక్షణకే షీ టీం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 19 :** మహిళల రక్షణకే షీ టీంలో పని చేస్తున్నాయి అని షీటీం ఇన్చార్జి స్నేహలత అన్నారు. శుక్రవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇన్చార్జి లావణ్య ఆధ్వర్యంలో అంతర్గాం మండలం అక్బర్ నగర్ లోని లిటిల్ సిటిజెన్ హైస్కూల్, విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహిం చడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఎవరైనా చెడుగా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలాని, మరియు వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ మరియు, కరస్పండెంట్ నాగరాజు, హెడ్ మాస్టర్ సమ్మిరెడ్డి, ఇంచార్జ్ సలీం మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గిద్ద చెరువు కట్ట మైసమ్మకు ప్రత్యేక పూజలు

**-దర్శించుకున్న ఆయకట్టు రైతులు ప్రజాప్రతినిధులు నాయకులు**

**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 19 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గిద్ద చెరువుకట్ట మైసమ్మకు ఆలయ కమిటీ అధ్యక్షులు బంధారపు మల్లారెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు శుక్రవారం జరిగాయి. ఈ సందర్భంగా ఆయకట్టు రైతులు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు కట్ట మైసమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు, ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందజేశారు. గిద్ద చెరువు కట్ట మైసమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు మందారపు మల్లారెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు గిద్ద చెరువు నిండుకుండలా నిండి అలుగు దుముకుతుండడంతో సంతోషంతో ఆయకట్టు రైతులు గ్రామ దాతల సహకారంతో కట్ట మైసమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో పండుగ నిర్వహించి ప్రత్యేక పూజలు చేయడం జరిగింద న్నారు. గిద్ద చెరువు పూర్తిగా నీటితో నిండడం వల్ల గ్రామంలోని బోరు బావులకు ఊటలు పెరిగి ఈ సంవత్సరం భూగర్భ జలాలు



సమృద్ధిగా లబిస్తాయని గ్రామసులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామం అభివృద్ధి చెందాలని అన్ని కుటుంబాలు బాగుండాలని పాడిపంట సమృద్ధిగా పండాలని కట్టమైసమ్మ తల్లిని కోరుకున్నట్లు ఆయన చెప్పారు. మైసమ్మ తల్లి గుడి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.

## జాతీయ మాల మహానాడు జిల్లా వర్కింగ్
# ప్రెసిడెంట్‌గా అప్పాల పోచమల్లయ్య నియామకం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 19 :** జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ చేతుల మీదుగా మంథని మండలం సూరయ్యపల్లి గ్రామానికి చెందిన అప్పాల పోచమల్లయ్య కు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తన సేవలను, గుర్తించి తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల బాణయ్య, ఆసాది పురుషోత్తం, జిల్లా అధ్యక్షులు కట్టేకోలా మధు, మంథని నియోజకవర్గం ఇంచార్జీ కందుగుల రాజన్న లకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అనంతరం పోచమల్లయ్య మాట్లాడుతూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా భాధ్యతలు స్వీకరించి నందున మాల సామాజిక వర్గంను ఉద్దేశించి తన సామాజిక వర్గం అభ్యున్నతి కోసం మరింతగా పోరాడుతానని అన్నారు. ఈ కార్యక్రమం లో నూతనంగా నియామకమైన జిల్లా ఉపాధ్యక్షులు మట్ట రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆముల శ్రీనివాస్,



కార్యదర్శులు చెవుల రాజయ్య, బండ రాజు, మంథని నియోజకవర్గం కేంద్రం కో- ఆర్డినేటర్ కొవ్వూరి వేణు ప్రసాద్ లకు శుభాకాంక్షలు తెలిపారు.

# గుంతలు పూడిపించిన మాజీ సర్పంచ్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 19 :** కమాన్‌పూర్ నుండి పెంచికల్ పేట్ రహదారి సిద్దిపల్లె స్కూల్ వద్ద ప్రయాణికులకు ఇబ్బందిగా మారిన రోడ్డు గుంతలను పూడ్చివేయించిన కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్, సిద్దిపల్లె మాజీ సర్పంచ్ తాటికొండ శంకర్ పూడ్చి వేయించారు. ఈ దారిలో పెద్ద ఎత్తున గుంత పడడంతో తానే స్వయంగా పాడైపోయిన బ్రిక్స్ వేయించి కూలీలచే ఆ గుంతను పూర్తిస్థాయిలో పూడ్చి వేయించారు. రాత్రి వేళల్లో ప్రమాదకరంగా ఉండడంతో దీని పుడిచి వేయించినట్లు శంకర్ తెలిపారు. గుంత పూడ్చి వేయించిన శంకర్కు వాహనదారులు ధన్యవాదాలు తెలిపారు.

# నూతన నియామకం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 19 :** బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గ అధ్యక్షునిగా తోట రాజ్ కుమార్ ను నియమిస్తూ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ ను నియామక ఉత్తర్వులను అందజేశారు. జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ పదవి అప్పగించడం జరిగిందని నల్లవెల్లి శంకర్ తెలిపారు. తన నియమాకానికి కృషిచేసిన నల్లవెల్లి శంకర్కు జాజుల శ్రీనివాస్‌కు తోట రాజ్‌కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే బీసీల సంక్షేమం కోసం మరియు హక్కుల కోసం పోరాటం చేస్తానని రాజ్ కుమార్ తెలిపారు.

# హిందీ భాష ప్రపంచ స్థాయిలో మూడో భాషగా వర్ధిల్లుతోంది

**-రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికి అవకాశాలు**

**-హిందీ దివస్ గోనె బాల్రెడ్డి**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 19 :** ఎల్లారెడ్డిపేట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణపూర్ లో హిందీ దివస్ గోనె బాల్రెడ్డి హిందీ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమంలో ఆరు నుండి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా వాటిలో పదజాలం ,వాక్య నిర్మాణం, , కథ పోటీ,హిందీ పాటలపై నృత్యాలు, హిందీ నాటికలు ప్రదర్శించడం చార్టుల ద్వారా చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ హిందీ దివస్ పాఠశాలలో నిర్వహించుకోవడం చాలా సంతోషం హిందీ భాష ఈరోజు ప్రపంచ స్థాయిలో మూడో భాషగా వర్ధిల్లుతోంది. హిందీ నేర్చుకోవడం ప్రతి ఒక్కరికి అవసరం దాని ద్వారా ఎన్నో రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికి అవకాశాలు ఉన్నాయి. కాబట్టి ప్రతి విద్యార్థి హిందీ నేర్చుకోవడానికి ప్రయత్నం చేయాలి. హిందీ భాషలో ప్రావీణ్యం పొందడం ద్వారా మల్టీ నేషనల్ కంపెనీ మార్గం దొరుకుతుంది అని హిందీ భాష ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, రాజు, తిరుపతిరెడ్డి ,రమేశ్ రెడ్డి, ప్రశాంత్ ఆనందం,ఆర్.సి రావు తదితరులు లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధన మేరకు ఇంటి నిర్మాణం చేపట్టాలి

**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ గౌడ్**



**చురకలు విలేకరి, రాయికల్, సెప్టెంబర్19 :** ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ గౌడ్ అన్నారు.శుక్రవారం రాయికల్ పట్టణం లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను, డివైడర్ అభివృద్ధి పనులను పరిశీలించారు.ప్రతి లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్‌కు తగ్గకుండా 600 స్క్వేర్ ఫీట్స్ కు పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు స్థానిక వార్డు అధికారులు,మండలంలోని పంచాయతీ కార్యదర్శి అవగాహన కల్పించి ఇంటి నిర్మాణం చేపట్టేలా సూచనలు అందించాలన్నారు.మొదటి దశ ఇంటి నిర్మాణం చేపట్టిన వారికి బిల్లులు వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. డివైడర్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.అనంతరం ప్రభుత్వ పాఠశాల, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలోని మధ్యాహ్న భోజనంను ,వంట సరుకులను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనాన్ని చేశారు.అనంతరం మున్సిపల్, తాహసిల్దార్,మండల పరిషత్ కార్యాలయంలో అభివృద్ధిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.త్రాగునీరు ,వీధిదీపాలు,పరిసర పరిశుభ్రత, పారిశుద్ధంపైన ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసిల్దార్ నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి,ఏఈ లక్ష్మి,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతోనే .. అభివృద్ధి సాధ్యమవుతుంది

**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ గౌడ్**




**చురకలు విలేకరి, రాయికల్, సెప్టెంబర్19 :** కలిసికట్టుగా ఉండి అందరూ సహకరిస్తేనే పాఠశాల అభివృద్ధి సాధ్యమవుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ గౌడ్ అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శ్రీగద్దె గంగాధర్- శైలజ దంపతులు 30 వేల విలువ కలిగిన వాటర్ ప్యూరిఫైయర్ దాతలు, ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభిం చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి అనేది ఏ ఒక్కరితో సాధ్యం కాదని అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యా బోధన జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలను గ్రామస్తులు అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించాలని అన్నారు.ప్రతి ఉపాధ్యా యుడు సమయపాలన పాటిస్తూ పాఠశాల సమయంలో కాలక్షేపం చేయకుండా మెరుగైన విద్యా బోధన అందించాలన్నారు.ప్రైవేటు పాఠశాల లకు దీటుగా విద్యా బోధన అందిం చాలని సూచించారు.పాఠశాల అభివృద్ధి కి సహకరించిన దాతలు శ్రీగద్దె గంగాధర్- శైలజ దంపతులను, పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్న ఉపాధ్యాయులను,విద్యాధికారిని అభినందించారు.అనంతరం ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు,ఎఫ్ఆర్ఓ భూమేష్, ఉపాధ్యాయులు పొన్నం రమేష్, మల్లేశం, గంగాధర్, రవీందర్,గంగ జమున,సత్యనారాయణ,అలీరాజా,నాగంరాజు, తిరుమల, గంగాధర్, వనిత, శివానందం, పద్మజ, శ్రీకాంత్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన చెట్లతో పొంచి ఉన్న ప్రమాదం

**-ఎంత చెప్పిన వినని అధికారగణం**
**-చొరవ చూపాలని చిన్నపూర్ పంచాయతీ కార్యదర్శికి వాహనదారుల వినతి**




**చురకలు విలేకరి, బుగ్గారం, సెప్టెంబర్19 :** రోడ్డుకిరువైపులా ఎండిన చెట్లతో వాహనదారులు, పాదాచారులకు ప్రమాదం పొంచి ఉన్నది.గత కొన్ని నెలల క్రితం ఎండిన చెట్టు కొమ్మలు న్నాయని వాటిని తొలగించి జరుగబోయే ప్రమాదాల నుండి ప్రజలను రక్షించాలని అధికారులు,ఈ రోడ్డు పరిధిలోని గ్రామ పంచాయితీ కార్యదర్శికి మొరపెట్టుకున్న ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.

**వివరాల్లోకి వెళితే...**

జగిత్యాల నుండి ధర్మపురి వెళ్లే ప్రధాన జాతీయ రహదారి వెంబడి రోడ్డుకు ఇరువైపులా చిన్నాపూర్ గ్రామ పరిధిలో ఎండిన చెట్టు కొమ్మలు ప్రమాదకరంగా ఉన్నాయి.ఆ చెట్లు ఎప్పుడు విరిగి పడుతాయో తెలియని ప్రమాదకర పరిస్థితి ఆ ప్రాంతంలో నెలకొనీ ఉన్నది.ఈ రహదారి వెంబడి ప్రతి రోజు వందలాది పెద్ద,చిన్న వాహనాలు సంచరిస్తుండగా ఆ కొమ్మలు ఎప్పుడైనా రోడ్డుపై పడితే పెద్ద ప్రమాద సంభవించే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ప్రతి వర్షాకాలంలో వీచే గాలులకు రోడ్డు పక్కల చెట్లు విరిగి పడుతున్న అధికారులు సరైన సమయంలో స్పందించకపోవడం వాటిని తొలగించకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.ఈదురు గాలులతో గతంలో చెట్లు కొమ్మలు విరిగిపడి చిన్న వాహనాలపై పడి ప్రమాదాలు జరిగిన సంఘటనలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు.ఇకనైనా అధికారులు మేల్కొని స్పందించి రోడ్డుకు ఇరువైపుల ఎండిన చెట్లతో పాటు పడి ఉన్న చెట్టు కొమ్మలను సంబంధిత శాఖ అధికారులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.ఒకవేళ సంబంధిత శాఖ అధికారులు తొలగించడంలో తాత్సారం చేసినట్లయితే చిన్నాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి తన ప్రజలను ప్రమాదం నుండి కాపాడాలనే బాధ్యతగా భావించి జగిత్యాల జిల్లా కలెక్టర్, పంచాయతీ ఉన్నతధికారుల దృష్టికి తీసుకుపోయి తగు చర్యలు గైకొనేలా చూడాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

# బతుకమ్మ, దసరా పండులకు అన్ని ఏర్పాట్లు చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 19 :** బతుకమ్మ, దసరా పండులకు అన్ని ఏర్పాట్లు చేయాలని కోరుతూ శుక్రవారం జగిత్యాల పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో నాయకులు మున్సిపల్ కమిషనరు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలో దుర్గ శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా పలు చోట్ల దుర్గామాత విగ్రహాలు ప్రతిష్ఠించడం జరుగుతుందని, ముండపాల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. రోడ్లపై గుంతలు ఏర్పడటం వలన భక్తులు ఇబ్బందులు ఎదురవుతున్నాయని,రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చివేయాలని,వీధిదీపాలు లేనిచోట వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్,జిల్లా కార్యదర్శి సాంబారి కళావతి, నాయకులు ఆముద రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**-తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 19 :** గిరిజన ఆశ్రమ పాఠశాల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఉద్యమాన్ని అణచివేయాలనే ఉద్దేశంతో నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయమని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు తిరుకోవెల శ్యామ్ సుందర్, ప్రధాన కార్యదర్శి అంబటి భూమేష్వర్ తీవ్రంగా ఖండించారు.హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లో శుక్రవారం జరగనున్న ఫెడరేషన్ నిరసన కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేపట్టిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు."అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని,గిరిజన ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలి. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాము"అని నాయకులు హెచ్చరించారు.

# కోరుట్ల మండల స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్-17 ఖోఖో టోర్నమెంట్‌లో విజయాలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 19 :** కోరుట్ల మండలంలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ అండర్-17 ఖోఖో టోర్నమెంట్‌లో కోతుట్ల పట్టణంలోని కేరళ హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం 10వ తరగతి విద్యార్థులు రేవంత్, మహ్మద్ అరలాన్ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి ఖోఖో టోర్నమెంట్‌కి ఎంపికయ్యారు.ఈ సందర్భంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం ఏ.బారి,ప్రిన్సిపాల్ సెలెన్ బోరీ, ఛైర్మన్ ఎం ఎ.హాదినారు విద్యార్థులను అభినందించి,భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

# న్యాయవాదులపై దాడులకు నిరసనగా కోర్టు బహిష్కరణ



**చురకలు ప్రతినిధి కోరుట్ల సెప్టెంబర్,19 :** మెట్రోపాలిటన్ సిటీ క్రిమినల్ కోర్టు పరిధిలో, అలాగే నాగర్‌కర్నూలు కోర్టు ఆవరణలో న్యాయవాదులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ కోరుట్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులు శుక్రవారం కోర్టు విధులను బహిష్కరించారు.న్యాయవాదులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ న్యాయవాది అనేది చట్టానికి, కోర్టుకు, కక్షిదారులకు వారధిగా పనిచేస్తారు. అలాంటి వారిపై భౌతిక దాడి చేయడం చట్టరీత్యా తీవ్రమైన నేరం. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుంది అని హెచ్చరించారు.అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్" చట్టాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కొంపల్లి సురేష్, వైస్ ప్రెసిడెంట్ కస్తూరి రమేష్, సీనియర్ ఈసి సభ్యులు సదాశివ రాజు, సదానంద నేత, శ్రీనివాస్ రావు, శ్రీనివాస్ రాజశేఖర్, నవీన్, వివేక్, ఉమ, అనిల్, రాము తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# నేరస్తులకు శిక్ష పడేలా సమన్వయంతో కృషి చేయాలి

**-సీపీ గౌస్ అలాం**




**చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్ , సెప్టెంబర్,19 :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ ప్రాసిక్యూషన్ విభాగం పనితీరును సమీక్షించేందుకు జిల్లా ప్రాసిక్యూషన్ రివ్యూ కమిటీ సమన్వయ సమావేశం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐ అధ్యక్షతన నిర్వహించారు. కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశం జరిగింది. నేరస్తులకు శిక్ష పడేలా సమన్వయంతో కృషి చేయాలి.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, నేరస్థులకు శిక్షలు పడే శాతాన్ని పెంచేందుకు పోలీస్ అధికారులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.నూతన చట్టాలకను గుణంగా నేరాలకు శిక్షలు పడేలా సాంకేతికతను వినియోగించు కోవాలని ఆయన సూచించారు. నేరం చేస్తే నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ఆయన సూచించారు.

**లోక్ అదాలత్‌లో 3130 కేసుల పరిష్కారం**

ఈ నెల 13న జరిగిన లోక్ అదాలత్‌లో 3130 కేసులను పరిష్కరించినందుకు అధికారులను, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ,డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ డి శరత్,అడిషనల్ పీపీ మరియు పీపీలు జి లక్ష్మణ్, రంజిత్ కుమార్,వీరాస్వామిలతో పాటు ఏసీపీ శ్రీనివాస్ జి,ఇన్‌స్పెక్టర్ తిరుమల్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విజయానికి ప్రతీక జమ్మి చెట్టు



**-చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**చురకలు విలేకరి, మల్యాల, సెప్టెంబర్ 19 :** విజయానికి ప్రతీక జమ్మి చెట్టు అని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు.శుక్రవారం కొండగట్టు అంజనేయస్వామిని దర్శించుకొని మాజీ సీఎం కేసీఆర్ పేరుపైన అర్చన చేయించి కొండగట్టు ఆలయ ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వృక్షమైన జమ్మి చెట్టును ప్రతి గ్రామంలో మరియు ప్రతి ఆలయంలో నాటాలని, తలపెట్టిన కార్యక్రమంలో భాగంగా చొప్పదండి మాజీ సభ్యులు సుంకె రవిశంకర్ మల్యాల మండలం లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టులో దసరా పండుగ సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలసి జంబీ చెట్టు నాటారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారతంలోనూ జమ్మి చెట్టుకు ప్రాముఖ్యత ఉందన్నారు. మహాభారతంలో పాండవులు అజ్ఞాత వాసానికి వెళ్ళేముందు తన బట్టలు, ఆయుధాలను జమ్మిచెట్టుపై దాచి ఉంచుతారని,ఆ తర్వాత విరాజ్ రాజు కొలువులో ఉండి,అజ్ఞాతవాసం ముగిశాక ఈ చెట్టుకు నమస్కరించి, ఆయుధాలను కిందకి దించి కౌరవులతో యుద్ధం చేసి విజయం సాధిస్తారన్నారు. అప్పటి నుంచి విజయదశమి నాడు శమీ వృక్షాన్ని పూజిస్తారని, దసరా రోజున సాయంత్రం శమీవృక్షం దగ్గర అపరాజితా దేవిని పూజిస్తారన్నారు. వేద కాలం నుండి అందరూ గౌరవించే జమ్మి చెట్టును మాజీ సీఎం కె. చంద్రశేఖర్ రావు నేతృత్వంలోని గత ప్రభుత్వం రాష్ట్ర వృక్షంగా గుర్తించిందని ,అనేక కారణాల వల్ల జమ్మి అంతరించి పోతున్నందని,తెలంగాణలో దసరా రోజున జమ్మి చెట్టును పూజించడం ఆనవాయితీగా వస్తోందని,అంతే కాకుండా, బంధువులతో జమ్మి ఆకులు ఇచ్చిపుచ్చుకుని శుభాకాంక్షలు తెలపడం కూడా ఆనవాయితీగా వస్తోందని, దీని ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, రాబోయే దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి గ్రామం,ఆలయంలో జమ్మి చెట్టు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త సంతోష్‌కుమార్ ప్రకటించారన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఇప్పటికే 10,000కి పైగా జమ్మి మొక్కలను పంపిణీకి సిద్ధం చేశామన్నారు.

## పిఈటి సత్యానందంకు సన్మానం



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 19 :** హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామంలో పీఈటీగా పనిచేస్తున్న దూడ సత్యానందం ఇటీవల ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఆయనను కరీంనగర్ లో జరిగిన అధికారిక కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. కాగా శుక్రవారం సత్యానందమును హుజురాబాద్ కు చెందిన పలువురు స్థానిక మునిసిపల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నేతలు పోలంపల్లి ఆదర్శన్ రెడ్డి, విడపు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు చిల్లప్పగారి అనురాధ, కేతిరి భాగ్య రేఖ తదితరులు పాల్గొన్నారు.

## మెట్టుపల్లిని చుట్టుముట్టిన పోలీసులు

**-ఏసిపి మాధవి ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 19 :** శంకరపట్నం మండలం మెట్టుపల్లి గ్రామాన్ని శుక్రవారం పోలీసులు చుట్టుముట్టారు. ఏసిపి మాధవి ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బలగాలు అడ్డుకడుగున తనిఖీలు నిర్వహించాయి. గ్రామంలో ధ్రువీకరణ పత్రాలు లేని 57 ద్విచక్ర వాహనాలను ఈ సందర్భంగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఎసిపి మాధవి మాట్లాడుతూ.. కమ్యూనిటీ కాంటాక్ట్ పోలీసింగ్ లో భాగంగా కార్డన్ సెర్చ్ నిర్వహించామని తెలిపారు. గ్రామంలో శాంతిభద్రతలపై ప్రజలకు అవగాహన కల్పించామని, డ్రగ్స్ గంజాయికి దూరంగా ఉండాలని యువతకు సూచించామని తెలిపారు. సైబర్ క్రైమ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనవసర వివాదాస్పద మెసేజ్లను వాట్సాప్ లో షేర్ చేయవద్దని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడ్డ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్డన్ సెర్చ్ లో రూరల్ సీఐ పులి రవి, ఎస్ఐ శేఖర్ రెడ్డి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 19 :** శంకరపట్నం మండలం, కొత్తగట్టు వద్ద గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ప్రధాన రహదారిపై వెళ్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్ కుల్దీప్ సింగ్ టీ తాగేందుకు రోడ్డు పక్కన వాహనాన్ని నిలిపాడు. లారీ దిగిన తర్వాత ఒకసారి గా గుండె పొడి తొక్కు తొక్కుడు అక్కడికి అక్కడే మరణించాడు.పోలీసులు ఈసంఘటన విషయమై విచారణ చేసినట్టు తెలుస్తోంది.

## కొండగట్టులో యాచకురాలు మృతి

**చురకలు విలేకరి, మల్యాల, సెప్టెంబర్ 19 :** కొండగట్టులో గుర్తు తెలియని యాచకురాలి మృతదేహం శుక్రవారం లభ్యమైనది.ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం సుమారు 50–55 సంవత్సరాల వయస్సు ఉన్న గుర్తు తెలియని మహిళ గత కొన్ని రోజులుగా కొండగట్టు దిగువ ప్రాంతంలోని భిక్షాటన చేస్తూ జీవించేది. పెట్రోల్ బంక్ సమీపంలో పడి ఉండటాన్ని గమనించిన కరోబార్ పైడిపల్లి రాజేశ్వర్ పోలీసులకు సమాచారం అందించారు.ఆకలితో అలమటించి మృతి చెందిందని కరోబార్ తెలిపారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.కరోబార్ పిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

### బతుకమ్మ,దసరా వేడుకలకు

# ఘనంగా ఏర్పాట్లు చేయాలి



**-అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆదేశం**

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ సెప్టెంబర్ 19 :** బతుకమ్మ,దసరా పండుగల నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో బతుకమ్మ, దసరా పండుగల ఏర్పాట్లపై ఎంపీడీవోలు, తహశీల్దార్లు, ఎంపీవోలు, స్పెషలాఫీసర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పండుగలు సమీపిస్తున్నందున అవసరమైన ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. బతుకమ్మల నిమజ్జనం రోజున బతుకమ్మలు ఆడే ప్రదేశాల్లో కాంతివంతమైన దీపాలు ఏర్పాటు చేయాలని, ఇటీవలి వర్షాలకు రోడ్లపై పడిన గుంతలను వెంటనే పూడ్చి వేయించాలని,ముఖ్యంగా డ్రైనేజీల్లోనే కాకుండా రోడ్లపైన నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బతుకమ్మల నిమజ్జన ప్రాంతాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.బతుకమ్మల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అప్రశుతులు దొర్లకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చెరువులు, కుంటల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. బతుకమ్మల నిమజ్జనం రోజున ఆభరణాల అపహరణ వంటి సంఘటనలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నందున పోలీసు అధికారులు తగిన బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. పండుగల సమీపిస్తున్నందున ప్రత్యేకాధికారులు తమకు కేటాయించిన గ్రామాలను పర్యటిస్తూ సమస్యలను తనతోపాటు పై అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు. ఆయా సమస్యలను వెంటనే సంబంధిత శాఖల అధికారులందరికీ చేరేలా వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి నర్సింహాచార్యులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు వి.వి. వరలక్ష్మి, కె. ప్రవీణ్,వై.శశికళ, తహసీల్దార్లు కె.విజయ్ కుమార్, కె.శ్రీనివాస్ రెడ్డి, పి.చంద్రశేఖర్, పంచాయతీ రాజ్ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్ మంజుల భార్గవి, ఏఈఈలు ఎ.రాజేశ్, కె.వెంకన్న,ఎ.మౌనిక, ఇరిగేషన్ ఏఈఈలు ఎండీ ఆస్మా, వి.గంగాధర్ రావు,ఈ.రాజ్ కుమార్, ఏఈ కార్తీక్, మిషన్ భగీరథ ఏఈ రమేశ్, ఎఈఈ ఎం.విలాస్, తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్, పోలీస్ సబ్ ఇన్ కె.శ్రీకాంత్ గౌడ్ (ఎల్ఎండీ కాలనీ), స్పెక్టర్లు కె.స్వాతి (మానకొండూర్), జి.నరేందర్ రెడ్డి (గన్నేరువరం), బి.సౌమ్య(బెజ్జంకి) తోపాటు వ్యవసాయ అధికారులు, వెటర్నరీ అధికారులు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## కోరుట్లలో స్వచ్ఛోత్సవ్



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 19 :** స్వచ్ఛత హి సేవా 2025 కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు ప్రత్యేక స్వచ్ఛోత్సవ్ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు బస్టాండ్ వద్ద గల ప్రజా మరుగుదొడ్లను పారిశుధ్య కార్మికులు, ఆటో డ్రైవర్లు శుభ్రపరిచారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ "స్వచ్ఛత హి సేవా కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు కొనసాగుతుంది. పట్టణంలోని యువకులు, స్వచ్ఛంద సేవ సంఘాలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని దీనిని విజయవంతం చేయాలి" అని కోరారు.కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్,అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గొనెల మహేష్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెగడపల్లి తహసీల్దార్‌గా ఆనంద్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 19 :** పెగడపల్లి తహసీల్దార్ గా ఆనంద్ కుమార్ ను నియమిస్తూ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పెగడపల్లి తహసీల్దార్ రవీందర్ ఇటీవలే సస్పెండ్ కాగా ఆయన స్థానంలో మేడిపల్లి నాయబ్ తహసీల్దార్ గా పని చేస్తున్న ఆనంద్ కుమార్ ను పెగడపల్లి తహసీల్దార్‌గా నియమించినట్లు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.